ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శుక్రవారం 26, జూన్ 2026 www.prajajyothinews.com పేజీలు :10

# ట్రాలీ ఆటో ఢీకొని యువకుడి మృతి



**చొప్పదండి, జూన్ 25 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం ఆర్నకొండకు చెందిన గుంట మహేష్ (25) అనే యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. చొప్పదండిలో బుధవారం రాత్రి జరిగిన ఒక బరత్ కార్యక్రమంలో పాల్గొని ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా ధర్మారం వైపు వెళ్తున్న ఆటో ట్రాలీ వెనుక నుండి ఢీ కొట్టింది. దీంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు డ్రైవర్ తిరుపతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.



# అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ఎఫ్ఆర్ఎస్ నమోదు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశం
- గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా ప్రత్యేక చర్యలు
- సీపీడీవోలు, సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్-25 ప్రజా జ్యోతి;** జిల్లాలోని అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు వారికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సీపీడీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ఎఫ్ఆర్ఎస్ (ఫీ=సా) ద్వారా హాజరు నమోదును పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరయ్యే ప్రతి చిన్నారికి

# డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి



## – ఎస్సై సిహెచ్. శ్రీకాంత్

**గంభీరావుపేట జూన్ 25 (ప్రజా జ్యోతి)** గంభీరావుపేట మండల కేంద్రంలో ఎస్సై సిహెచ్. శ్రీకాంత్ ఆధ్వర్యంలోప్రపంచ మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం రోజున ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులతో కలిసి పోలీస్ స్టేషన్ నుండి తెలంగాణ స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. వద్ద “మన ఊరు నుండి డ్రగ్స్‌ను తరిమికొడదాం” అనే నినాదంతో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన నిర్వహించారు.ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ, “డ్రగ్స్‌ఫ్రీ లక్ష్యంగా యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు అందరూ కలి సికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.వ ాదకద్రవ్యాలు వ్యక్తిగత ఆరోగ్యానికే కాదు, కుటుంబాలకు, సమాజానికి, ముఖ్యంగా యువత భవిష్యత్తుకు తీవ్ర ముప్పుగా

# పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## – రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ,జూన్,25:ప్రజాజ్యోతి.** పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారురాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న సామూహిక ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ అర్బన్ మండలం



# భూమి రిజిస్ట్రేషన్ ఆపాలంటూ...

## –తహాశీల్దార్ కార్యాలయంలో మహిళ అత్మహత్య యత్నం

**హుజూరాబాద్, జూన్ 25 (ప్రజా జ్యోతి) :** భూమి రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని హుజూరాబాద్ తహాశీల్దార్ కార్యాలయంలో మహిళ క్రిమిసంహారక మందు సేవించి అత్మహత్య పాల్పడిన ఘటన గురువారం కలకలం రేపింది. వివరాల్లోకి వెల్లితే... మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన దుకిరే అంబాజీకి తండ్రి వారసత్వం నుంచి వచ్చిన 1.28 ఎకరాల వ్యవసాయ కలదు. అం బాజీకి తల్లి దండ్రులు మృతి చెందడం, వివాహం జరుగకపోవడంతో ఒంటరిగా జీవిస్తున్నాడు. అయితే గత కొంతకాలంగా అంబాజీ బాగోగులు చిన్న



# డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

## – ఎస్సై సిహెచ్. శ్రీకాంత్



గంభీరావుపేట జూన్ 25 (ప్రజా జ్యోతి) గంభీరావుపేట మండల కేంద్రంలో ఎస్సై సిహెచ్. శ్రీకాంత్ ఆధ్వర్యంలోప్రపంచ మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం రోజున ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులతో కలిసి పోలీస్ స్టేషన్ నుండి తెలంగాణ స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. వద్ద “మన ఊరు నుండి డ్రగ్స్‌ను తరిమికొడదాం” అనే నినాదంతో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన నిర్వహించారు.ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ, “డ్రగ్స్ ఫ్రీ లక్ష్యంగా యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాలు వ్యక్తిగత ఆరోగ్యానికే కాదు, కుటుంబాలకు, సమాజానికి, ముఖ్యంగా యువత భవిష్యత్తుకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయని ఆయన అన్నారు. సరదా, ఒత్తిడి, చెడు స్నేహాలు, తప్పుదారి పట్టించే అలవాట్లు యువతను డ్రగ్స్ వైపు నెడుతున్నాయని, అలాంటి పరిస్థితులను ముందుగానే గుర్తించి వారిని సరైన దిశగా నడిపించడం కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సమాజంలోని బాధ్యతగల ప్రతి ఒక్కరి కర్తవ్యమని పేర్కొన్నారు.డ్రగ్స్ వినియోగం వల్ల మానసిక ఆరోగ్య సమస్యలు, శారీరక దుష్ప్రభావాలు, ఆర్థిక నష్టాలు, నేరప్రవృత్తులు పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్కిరెడ్డి సంతోష్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది దేశ సత్యనారాయణ, కానిస్టేబుల్ నరేష్, ఉపాధ్యాయులు దేవరాజ్, సునీత తో పాటు పలువు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ అర్బన్మండలం చింతల్టన గ్రామంలో ఎస్. ఐ. ఆర్, పై అవగాహన సమావేశం

## – ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ,జూన్,25:ప్రజాజ్యోతి.ఏఐసిసి పిసిసి పిలుపు మేరకు నేడు అర్బన్ మండలం బిఎల్ఎ లకు అవగాహన సమావేశం ఏర్పాటు చేసాంబిఎల్ఎ లు అప్రమంతగా ఉండాలిబిఎల్ఎలు ప్రజలకు సహకరించాలిగతంలో 2002 లో ఓటర్ సవరణ కార్యక్రమం చేపడితే మళ్లీ నేడు చేపట్టడం జరుగుతుందిప్రజలు అప్రమత్తంగా ఉంటూ బిఎల్ఓ ల దగ్గర ఉన్న ఓటర్ లిస్టులో తమ ఓటు ఉందో లేదో తెలుసుకోవాలికాంగ్రెస్ పార్టీ సర్పంచులు నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు ఒక సామాజిక అవగాహన గా ఓటర్ లిస్టులో తమ పేరు ఉందో లేదో ప్రజలకు సమాచారాన్ని చేరవేయాలి..బిఎల్ఎ లు ఎన్నికల సంఘం అనామాలిష్(నిషేధిత) లిస్టులో చేర్చిన ఓట్లను సరిచేసే వారికి సమాచారాన్ని చేరవేయాలి..ఓటర్ లిస్టులో ఏదైనా కారణంతో పేర్ల లేకపోతే దరఖాస్తు ఫారం నింపి సంబంధిత సమాచారాన్ని గ్రామ మండల జిల్లా స్థాయి అధికారులకు చేరవేయాలిగల్ఫ్ వెళ్ళిన వారు, విదేశాల్లో చదువుకున్న వారు వివరాలు వారి కుటుంబ సభ్యులు బిఎల్ఎ లకు వారి వివరాలు ఇవ్వాలివారి కుటుంబ సభ్యులు అఫిడవిట్ రూపంలో అధికారులకు వివరాలు సమర్పించాలినియోజకవర్గ పరిధిలో ఇప్పటికే అన్ని గ్రామాల్లో డప్పు చాటింపు, మైకులో చెప్పి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాంఇప్పటికి చాలా గ్రామాల్లో 80 శాతం పైగా ఓటర్ మ్యాపింగ్ కావడం జరిగిందిమొన్నటి రోజున నియోజకవర్గస్థాయిలో బిఎల్ఎలు శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేశాంబీజేపీ ప్రమాదకరంగా మరి ప్రశ్నించే గొంతులను, ప్రతి పక్ష వారి ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తుందిప్రశ్నించే గొంతులను తొక్కలని చేస్తుందిబీజేపీ ఓట్ల చోరీ చేస్తూ దేశంలో ప్రమాద కారణంగా మారిందిబెంగాల్, తమిళనాడు, వంటి రాష్ట్రాల్లో బీజేపీ కి నచ్చని వారి ఓట్లు లక్షల్లో తొలగిస్తుందితమిళనాడు మాజీ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో 36000 ఓట్లు తొలగించారురాష్ట్రంలో సుమారు 80 లక్షల ఓట్లు తొలగించే కుట్రబీజేపీ చేస్తుందితమకు నచ్చిన వారి ఓటును ఉంచి నచ్చని వారి ఓట్లును తొలగిస్తుంది ప్రజలు అప్రమత్తంగా ఉండి ఓటర్ లిస్టులో తమ ఓటు ఉందో లేదో ఒకసారి చూసుకోవాలి

# పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## – రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ,జూన్,25:ప్రజాజ్యోతి. పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారురాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న సామూహిక ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ అర్బన్ మండలం చింతల్టన, గ్రామంలో ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# శాయంపేటలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం

## – హాజరైన సర్పంచ్ కూస శ్రీవాణి, చైర్మన్ రూప్ల నాయక్



ధర్మారం,జూన్ 25(ప్రజా జ్యోతి న్యూస్):ధర్మారం మండలం శాయంపేట గ్రామంలో దయ్యాల ఎల్లమ్మకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కూస శ్రీవాణి తిరుపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లా నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కూస శ్రీవాణి దయ్యాల ఎల్లమ్మను శాలువాతో సన్మానించి, నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కార్యక్రమానికి అతిథులుగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లా నాయక్, పార్టీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సింహులు, సీనియర్ నాయకుడు చింతల జగన్మోహన్ రెడ్డిలను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య, ఉపసర్పంచ్ దయ్యాల రజిత--రాకేష్, వార్డు సభ్యులు కాంపెల్లి ఈశమ్మ, ఆకునూరి మల్లేష్,ఐలవేని కనకమ్మ--అంజయ్యతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



ఎల్లారెడ్డిపేట జూన్ 25( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో బుధవారం రోజు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్లోని పరిసరాలను సామాగ్రిని పరిశీలించారు. అనంతరం పోలీసులు మారకద్రవ్యాల వ్యతిరేకత అవగాహన వారోత్సవాల సందర్భంగా చిన్ననాటి నుండి పౌర బాధ్యతలు భావము భద్రత మారకద్రవ్యాలను తీసుకోకుండా జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు సలహాలు పోలీసులు అందించారు. ఎస్సై 2 రజాక్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పోలీసులు మరియు ప్రజల మధ్య నమ్మకాన్ని పెంచడంతో కీలకపాత్ర పోషిస్తాయని భవిష్యత్ తరాలకు బాధ్యతగల పౌరులు బలమైన పునాది అని అన్నారు.

# ట్రాలీ ఆటో ఢీకొని యువకుడి మృతి



చొప్పదండి, జూన్ 25 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం ఆర్నకొండకు చెందిన గుంట మహేష్ (25) అనే యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. చొప్పదండిలో బుధవారం రాత్రి జరిగిన ఒక బరత్ కార్యక్రమంలో పాల్గొని ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా ధర్మారం వైపు వెళ్తున్న ఆటో ట్రాలీ వెనుక నుండి ఢీ కొట్టింది. దీంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు డ్రైవర్ తిరుపతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# హనుమాజీపేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ సదస్సు

- విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు
- మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాలి: డీఎస్పీ
- పాఠశాల ఆవరణలో భారీ మానవహారం.. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల ప్రతిజ్ఞ
- ఆకట్టుకున్న పోస్టర్ పెయింటింగ్స్ ప్రదర్శన
- డ్రగ్స్ సమాచారముంటే తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ 8712671111 కు తెలపండి




**వేములవాడ,జూన్,25:ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికగా యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వీక్ (మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలు) కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ గారి ప్రత్యేక ఆదేశాల మేరకు, మత్తు పదార్థాల వల్ల సమాజానికి జరుగుతున్న నష్టాలపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థి లోకంలో విస్తృత చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ విశేష కార్యక్రమానికి వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పాఠశాల ప్రాంగణంలోనే విద్యార్థులందరినీ ఒకచోట చేర్చి భారీ మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా ఏకతాటిపై నిలిచి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకై గట్టిగా యాంటీ-డ్రగ్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలోనే విద్యార్థులు మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలను కళ్లకు కడుతూ వినూత్న రీతిలో ప్రదర్శించిన సామాజిక నాటికలు అక్కడికి వచ్చిన వారిని ఎంతగానో ఆలోచింపజేశాయి. అదేవిధంగా డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను ఎలా చిదిమేస్తుందో వివరిస్తూ విద్యార్థులు వేసిన పోస్టర్ పెయింటింగ్స్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ అవగాహన సదస్సులో వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి సుదీర్ఘంగా ప్రసంగించారు. విద్యార్థులు, యువత దేశానికి అత్యంత కీలకమైన సంపద అని, దేశ ప్రగతి వారి చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. అలాంటి బంగారు భవిష్యత్తు ఉన్న యువత, కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల బారిన పడి తమ జీవితాలను అంధకారం చేసుకోవద్దని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి వంటి అలవాట్ల వల్ల శారీరక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా మానసిక సమతుల్యత దెబ్బతింటుందని, దీనివల్ల చదువుపై శ్రద్ధ తగ్గి, కెరీర్ నాశనమై చివరికి కన్నతల్లిదండ్రులను, కుటుంబాలను రోడ్డున పడేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. చదువుకునే వయసులో విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్యాల సాధన కోసమే నిరంతరం శ్రమించాలని అన్నారు. సమాజంలో ఎదురయ్యే చెడు స్నేహితుల ప్రభావం, సామాజిక ఒత్తిళ్లకు లోనై చాలామంది యువకులు ఇటువైపు మళ్లుతున్నారని, కాబట్టి ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా గట్టి మానసిక ధైర్యాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం, రవాణా, విక్రయాలకు పాల్పడితే ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం ఎలాంటి కఠినమైన జైలు శిక్షలు ఉంటాయో, చట్టపరమైన కేసులు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఎలా కోల్పోతారో విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. కేవలం విద్యార్థులే కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా నిరంతరం పిల్లల ప్రవర్తనను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమాజంలో ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణా జరుగుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ నంబర్ 8712671111 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత రహస్యంగా ఉంచుతామని, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.?అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటరాజం మాట్లాడుతూ యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని రూపుమాపడానికి గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు యువత బాగుండాలనే తపనతో పోలీస్ శాఖ ఈ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని, వీటికి ప్రజల నుండి పూర్తి సహకారం అందాలని కోరారు. ఈ విస్తృత అవగాహన సదస్సులో హనుమాజీపేట గ్రామ సర్పంచ్ జంకె మధు, ఉప సర్పంచ్ అవునూరి శంకరవ్వ శంకరయ్య, వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ రావు , ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది రాజశేఖర్, సతీష్, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొని పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన



**కరీంనగర్ క్రైం,జూన్ 25,ప్రజాజ్యోతి:** నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ చుట్టూ మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించనున్న నూతన ప్రహరీ గోడ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు,కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్,సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా భద్రతలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు మౌలిక వసతులు మెరుగుపరచడం లక్ష్యంగా ప్రహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ నిర్మాణంతో పోలీస్ స్టేషన్ పరిసరాలు మరింత భద్రంగా, పరిశుభ్రంగా మారడంతో పాటు సిబ్బందికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద ఎండ,ధూళి,కాలుష్యాన్ని ఎదుర్కొంటూ విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ అధికారులు,సిబ్బందికి సీపీ గౌష్ ఆలం చలువ కళ్లజోళ్లు పంపిణీ చేశారు. సిబ్బంది ఆరోగ్యం,కంటి సంరక్షణకు ఇవి ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న ట్రాఫిక్ సిబ్బందిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు వినతిపత్రం



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 25 ప్రజా జ్యోతి;** రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి, ప్రధాన కార్యదర్శి చేవూరి వెంకటస్వామి పిలుపు మేరకు పెద్దపల్లి పట్టణ వెండి-బంగారు వర్తక సంఘం, స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వర్ణకారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లిలో ఈ వినతిపత్రం సమర్పించినట్లు సంఘ నాయకులు తెలిపారు. స్వర్ణకారుల సంక్షేమం, వృత్తి అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ కలెక్టర్‌కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ వెండి-బంగారు వర్తక సంఘం అధ్యక్షుడు రంగు శ్రీనివాస్, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కట్ట రమేష్, ప్రధాన కార్యదర్శులు దేవరకొండ రాజు, కట్ట సతీష్, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, ఇరు సంఘాల సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు
### ..15వ వార్డులో సమస్యలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 25 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి మున్సిపాలిటీ 15వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ గురువారం వార్డును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ పెంజర్ల రాకేష్ వార్డులోని ప్ర ఓధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సారెస్పీ కాలువపై ఉన్న వంతెన దెబ్బతిని గుంతలు ఏర్పడటంతో పాటు వర్షపు నీరు నిలిచిపోయి బురదమయంగా మారిందని కౌన్సిలర్ వివరించారు. దీంతో వంతెన అవతల ఉన్న ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భారీ వర్షాల సమయంలో విద్యార్థులు వంతెన దాటలేని పరిస్థితి ఏర్పడి పాఠశాలకు హాజరు కావడంలో సమస్యలు తలెత్తుతున్నాయని కమిషనర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన కమిషనర్ ఆకుల వెంకటేష్ వంతెనకు తక్షణ మరమ్మతులు చేపట్టి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు ఇంటి చెత్త, ప్లాస్టిక్ కవర్లను డ్రైనేజీల్లో వేయకుండా సహకరించాలని సూచించారు. డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోవడం వల్ల మురుగునీరు నిలిచిపోయి దోమలు వ్యాపించే ప్రమాదం ఉందని, దీంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు సురేష్, అరవింద్, మున్సిపల్ అధికారులు రమా కాంత్, రాజు తదితరులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఓటరుజాబితాను సమగ్రంగా పరిశీలించాలి

–.. పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య

– 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' కార్యక్రమాన్ని ప్రారంభించిన అధికారులు




**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 25 ప్రజా జ్యోతి;** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం నుంచి 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు, సిబ్బందికి అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ గంగయ్య మాట్లాడుతూ, ఓటరు జాబితాలను సమగ్రంగా పరిశీలించడం, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, జాబితాలోని తప్పులను సరిదిద్దడం, అనర్హుల పేర్లను తొలగించడం ఈ ప్రత్యేక కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలు, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ, ప్రత్యేక సవరణ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వార్డు అధికారులు సూపర్వైజర్లుగా వ్యవహరిస్తూ బూత్ లెవల్ అధికారులకు నిరంతరం క్షేత్రస్థాయిలో సహకారం అందించాలని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించబోమని స్పష్టం చేశారు. ఓట్ల తొలగింపుపై సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న అపోహలు, పుకార్లను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్వో రాజయ్య మాట్లాడుతూ, ఓటర్ల నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని బూత్ లెవల్ అధికారులకు సూచించారు. అనంతరం ప్రత్యేక సవరణ ప్రక్రియ నిర్వహణపై వారికి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గంగయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎమ్మార్వో రాజయ్యతో పాటు వార్డు అధికారులు, బూత్ లెవల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిశు మరణాలను తగ్గించేందుకు సమన్వయంతో కృషి చేయాలి

– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 25 ప్రజా జ్యోతి;** జిల్లాలో శిశు మరణాల రేటు, నవజాత శిశు మరణాల రేటును ఏక అంకె స్థాయిలో నిలుపుతూ మరింత తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన "సంకల్ప్" జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. గర్భిణులను గర్భధారణ ప్రారంభ దశలోనే నమోదు చేయడం, అధిక ప్రమాద గర్భధారణలను గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టడం, అవసరమైన సందర్భాల్లో తగిన చికిత్స అందించడం, ప్రసవం అనంతరం శిశువుకు తల్లిపాలు వెంటనే అందేలా చూడడం, ప్రసవ సమయంలో శిశువు గుండె స్పందనలను నిరంతరం పరిశీలించడం, నవజాత శిశు సంరక్షణ సేవలను మరింత బలోపేతం చేయడం, అధిక ప్రమాద గర్భిణుల ప్రతి ప్రసవానికి ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం, ఇంటి వద్ద నవజాత శిశు సంరక్షణ సందర్శనలను పటిష్టం చేయడం వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం జిల్లాలో నవజాత శిశు మరణాల రేటు 3.3గా, శిశు మరణాల రేటు 4.2గా నమోదైందని తెలిపారు. ఈ సంఖ్యలను మరింత తగ్గించేందుకు వైద్య, ఆరోగ్య శాఖలతో పాటు సంబంధిత అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ కిరణ్ కుమార్, కార్యక్రమ అధికారులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల స్త్రీరోగ నిపుణులు, వైద్యాధికారులు, ఉప జనాభా గణాంక అధికారి అనిల్ కుమార్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి.. హానికరమైన విషయాలకు ధైర్యంగా "నో" చెప్పండి

– కొనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి



**కొనరావుపేట, జూన్.25(ప్రజాజ్యోతి)** మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి హానికరమైన విషయాలకు ధైర్యంగా నో చెప్పండి. అని ఎస్ఐ కే ప్రశాంత్ రెడ్డి, అన్నారు. కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో ని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం రోజున యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మాదకద్రవ్యాల వినియోగం వల్ల మానసిక సమతుల్యత దెబ్బతిని, కుటుంబ సభ్యులతో పాటు సమాజానికీ ఇబ్బందులు కలుగుతాయని చెప్పారు. సాధారణంగా చిన్న ఆసక్తితో సిగరెట్ లేదా ఇతర మత్తు పదార్థాలను ప్రయత్నించడం ప్రారంభమై, క్రమంగా అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ వ్యసనాల కారణంగా కొందరు దొంగతనాలు వంటి నేరాలకు కూడా పాల్పడే పరిస్థితులు ఏర్పడతాయని వివరించారు. అందువల్ల యువత చిన్న వయస్సు నుంచే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు జీవితానికి అవసరమైన విలువలను కూడా బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా తమకు నచ్చని లేదా హానికరమైన విషయాలకు ధైర్యంగా "నో" చెప్పడం నేర్చుకోవాలని సూచించారు. చిన్నప్పటి నుంచే "నో" చెప్పే అలవాటు పెంపొందితే భవిష్యత్తులో సరైన నిర్ణయాలు తీసుకునే వ్యక్తులుగా ఎదుగుతారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కలిగించే విధంగా స్లోగన్ రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు.

# 27న వరంగల్ లో మెగా జాబ్ మేళా

–: జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ – 25 ప్రజా జ్యోతి;** తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో, భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ, స్కిల్ ఇండియా మిషన్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో లివరంగల్ కౌశల్ మహోత్సవం– 2026లిజాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జూన్ 27, 2026న వరంగల్లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (ఖఋ) ప్రాంగణంలో ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఈ జాబ్ మేళాలో 50కి పైగా ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని, దీని ద్వారా సుమారు 5,000కు పైగా ఉద్యోగ ఖాళీలు, డ్యూయల్ స్కిల్లింగ్, అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కెరీర్/నైపుణ్యాభివృద్ధి కోర్సుల మార్గదర్శకత్వం లభిస్తాయని, పదవ తరగతి, ఇంటర్మీడియట్, అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల అభ్యర్థులు ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 88000 55555 ,8001239626 నంబర్లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా జైలులో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



**కరీంనగర్ క్రైం, జూన్ 25 ,ప్రజాజ్యోతి:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా జైలులో గురువారం ఖైదీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఖైదీలందరితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా జైలు సూపరింటెండెంట్ జి. విజయ్ దేని మాట్లాడుతూ మాదకద్రవ్యాలను కలిగి ఉండటం, కొనుగోలు చేయడం, విక్రయించడం, రవాణా చేయడం వంటి చర్యలు తీవ్రమైన నేరాలని, వాటికి కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవితాలపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. ఎక్కడైనా మాదకద్రవ్యాల వినియోగం లేదా అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. వ్యసనాలకు దూరంగా ఉండి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఖైదీలకు పిలుపునిచ్చిన ఆయన, కార్యక్రమం సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన మాదకద్రవ్యాల వ్యతిరేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జైలు వైద్యాధికారి (సీఏఎస్) డాక్టర్ కె. వేణుగోపాల్, ఫార్మసిస్ట్ ఆర్. శ్రీలత, జైలర్లు జి. లక్ష్మీనారాయణ, యు. పరశురాములు, డిప్యూటీ జైలర్లు ఎస్. సుధాకర్ రెడ్డి కె. అనిల్ కుమార్, ఎస్. అజయ్ చారి తదితర జైలు సిబ్బంది పాల్గొన్నారు

## చిన్ననాటి మిత్రునికి చేయూత నిచ్చిన స్నేహితులు



కొనరావుపేట,జూన్. 25(ప్రజాజ్యోతి) కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్ ,క్యాన్సర్ బారినపడి వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలుసుకుని పదవ తరగతి స్నేహితులు వీ.స అయూబ్,చీ శ్రీను,ఎ సత్యం,దీ సంతోష్,చీ రాజు, ఆంజనేయులు, కలిసి ఈరోజు వేములవాడ ఆసుపత్రిలో తమ మిత్రున్ని కలిసి 12 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తను త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ భవిష్యత్తులో అన్ని విధాలుగా తోడుంటామని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



సుల్తానాబాద్, జూన్ 25: (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి 6వ వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్ -- గౌతమి వివాహ వేడుకకు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కరీంనగర్ లోని శివం కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించిన ఈ వివాహ వేడుకలో ఆయన పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, దాంపత్య జీవితం ఆనందమయం, ఆదర్శవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. పరస్పర అవగాహన, ప్రేమ, అనురాగాలతో కుటుంబ జీవితాన్ని ముందుకు నడిపిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. నూతన దంపతులు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత , కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచాలి

: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

..ఎఫ్ఆర్ఎస్ నమోదు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశం

...గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా ప్రత్యేక చర్యలు

...సీడీపీవోలు, సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి జూన్-25 ప్రజా జ్యోతి: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు వారికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సీడీపీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ఎఫ్ఆర్ఎస్ (ఫేస్) ద్వారా హాజరు నమోదును పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరయ్యే ప్రతి చిన్నారికి నాణ్యమైన భోజనం, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలకు పాలు, కోడిగుడ్లు తదితర పోషకాహారాన్ని నిబంధనల ప్రకారం క్రమం తప్పకుండా అందించాలని తెలిపారు. గర్భిణీ మహిళలు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి అక్కడే భోజనం చేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వారికి పాలు, కోడిగుడ్లు తదితర పోషకాహారాన్ని నిబంధనల ప్రకారం క్రమం తప్పకుండా అందించి మాతా, శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. బాలింతలకు కూడా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సకాలంలో అందేలా పర్యవేక్షించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్యతో పాటు ఆటపాటల ద్వారా అభ్యాసం జరిగేలా అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే ఆహార పదార్థాలను తప్పనిసరిగా తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. చిన్నారులకు బాలామృతంతో పాటు అందించాల్సిన అన్ని పౌష్టికాహార పదార్థాలు సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని సూచించారు. జులై 1న అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిదండ్రుల సమక్షంలో సమావేశాలు నిర్వహించి, పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, హాజరు, విద్యాభివృద్ధిపై వారి సూచనలు, సలహాలు స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. పిల్లల బరువును క్రమం తప్పకుండా నమోదు చేసి ఎదుగుదలను పర్యవేక్షించాలని, పోషకాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి కాళిందిని , సీడీపీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సు

– మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అధికారుల పిలుపు



ముస్తాబాద్, జూన్ 25( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మండలంలోని గూడూరు గ్రామంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత జిల్లా కేంద్రం కోఆర్డినేటర్ రోజా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. మహిళలు శారీరక, మానసిక, లైంగిక, ఆర్థిక లేదా రాజకీయ హింసకు గురైన సందర్భాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 181 మహిళా హెల్ప్‌లైన్‌కు కాల్ చేస్తే సఖి కేంద్రం ద్వారా కౌన్సెలింగ్, పోలీస్, వైద్య, న్యాయ సహాయం, తాత్కాలిక నివాసం వంటి సేవలు ఉచితంగా అందించబడతాయని తెలిపారు. బాధిత మహిళల వివరాలను గోప్యంగా ఉంచుతూ ఈ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని వివరించారు. అలాగే గృహహింస నిరోధక చట్టం, గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం వంటి ముఖ్యమైన చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో యువత మాదకద్రవ్యాల బారిన పడుతూ తమ ఆరోగ్యంతో పాటు భవిష్యత్తును కూడా ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారని, అలాంటి పరిస్థితులు తలెత్తకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీటి సునీత వెంకటనర్సింగరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రత్నకుమారి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రవణ్ కుమార్, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది దేవికతో పాటు గ్రామ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# సరోజన ఇండేన్ గ్యాస్ ఏజెన్సీపై ఆరోపణలు నిరాధారం: యాజమాన్యం స్పష్టీకరణ



ముస్తాబాద్, జూన్ 25 (ప్రజా జ్యోతి): ముస్తాబాద్‌లోని సరోజన ఇండేన్ గ్యాస్ ఏజెన్సీపై ఇటీవల సోషల్ మీడియా మరియు ఇతర వేదికలలో వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఏజెన్సీ యాజమాన్యం దామోదర్ రావు స్పష్టం చేశారు. ఇండియన్ ఆయిల్ సంస్థ నిబంధనల ప్రకారమే గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరుగుతోందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ద్వారా కేవైసీ డీపీసీ ప్రక్రియలను పూర్తి చేసిన వినియోగదారులకు మాత్రమే గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేస్తున్నామని, ఆధార్ అనుసంధానం లేని వినియోగదారులకు సిలిండర్ల పంపిణీ జరగడం లేదని వెల్లడించారు. ప్రతి డెలివరీని సంబంధిత నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా, కొంతమంది వినియోగదారులు గృహ వినియోగం కోసం పొందిన సిలిండర్లను అనంతరం వాణిజ్య అవసరాలకు విక్రయిస్తున్నారని, అలాంటి చర్యలకు ఏజెన్సీ ఎట్టి పరిస్థితుల్లోనూ బాధ్యత వహించదని యాజమాన్యం తెలిపింది. వినియోగదారులు చేసే తప్పిదాలను ఏజెన్సీపై మోపడం సమంజసం కాదని అభిప్రాయపడింది. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు విక్రయిస్తున్న వారి వివరాలు తమకు అందజేస్తే, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపడతామని హెచ్చరించింది. గ్యాస్ సబ్సిడీ, భద్రతా నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలను ప్రతి వినియోగదారుడు తప్పనిసరిగా పాటించాలని సరోజన ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం సూచించింది.

# కోరా, జాన్సన్, ఎ.ఎన్.సి పాఠశాలల్లో అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవ అవగాహన




కరీంనగర్ టౌన్, జూన్ 26 (ప్రజాజ్యోతి) అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని కోరా, జాన్సన్, ఎ.ఎన్.సి పాఠశాలల్లో గురువారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై వివిధ రకాల స్కిట్స్, ప్రసంగాలు, అవగాహన ప్రదర్శనల ద్వారా సందేశాలను అందించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదీని అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, యువతపై వాటి దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడమే ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. నేటి యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వారిని సరైన మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఘనంగా ఏ ఐ ఎస్ బి 76 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్;**

**కొత్తపల్లి/జూన్ 25. (ప్రజాజ్యోతి)** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏ ఐ ఎస్ బి 76వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ నగరంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో విద్యార్థిని విద్యార్థుల మధ్య జెండాను ఎగురవేసి ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలిండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కేజీ నుండి పీజీ వరకు నిరంతరం వస్తున్న సమస్యలపై పోరాటం నిర్వహిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థిని విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు నిరంతరం మహా పోరాటం నిర్వహిస్తామని పేర్కొన్నారు. భారతదేశంలో విద్యాశాఖ పూర్తిస్థాయిలో విఫలమైందని



అది నీట్ పరీక్షతో తేట తెల్ల మైందని అన్నారు. దేశంలోని రాష్ట్రంలోని విద్యారంగ సమస్యల పరిష్కారం ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తోనే పరిష్కారం అవుతుందని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం ఏర్పాటుచేసిన ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ భవిష్యత్తులో కూడా నేతాజీ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై అలుపెరుగకుండా పోరాటం నిర్వహించి విద్యార్థుల పక్షాన ముందుండి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంశీ, రాహుల్, సురేష్, మహేష్ ,వేణు, శ్రేయస్ ,రఘు ,ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జూన్, జూలై నెలల్లో 'సదరం' శిబిరాలు

**– షెడ్యూల్ విడుదల చేసిన సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ బి. ప్రవీణ్ కుమార్**



**– వేములవాడ,జూన్.25:ప్రజాజ్యోతి.** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో రాబోయే జూన్ మరియు జూలై మాసాల్లో దివ్యాంగుల కోసం ప్రత్యేక సదరం శిబిరాలను నిర్వహించనున్నట్లు ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ బి. ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రకాల వైకల్యాలు కలిగిన బాధితులకు ఆయా విభాగాల నిపుణులైన వైద్యులచే పరీక్షలు నిర్వహించి సదరం సర్టిఫికెట్లు అందజేసేందుకు తేదీలను ఖరారు చేశారు. ఈ సమాచారాన్ని మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని ప్రజలకు విస్తృతంగా చేరవేసి, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని కోరారు. వైద్యుల సూచనల ప్రకారం ఖరారైన క్యాంపుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జూన్ 30వ తేదీ మంగళవారం నాడు కంటిచూపు విభాగానికి సంబంధించి 30 స్లాట్లతో శిబిరం ప్రారంభమవుతుంది. జూలై 2వ తేదీ గురువారం నాడు ఆర్థో విభాగానికి 45 స్లాట్లు, వినికిడి విభాగానికి 46 స్లాట్లు కేటాయించారు. జూలై 3వ తేదీ శుక్రవారం నాడు కూడా ఆర్థో విభాగానికి 45, వినికిడి విభాగానికి 46 స్లాట్లతో శిబిరాలు జరుగుతాయి. జూలై 4వ తేదీ శనివారం నాడు ఆర్థో విభాగానికి 45, కంటిచూపు విభాగానికి 30 స్లాట్లు ఉంటాయి. జూలై 6వ తేదీ సోమవారం ఆర్థో విభాగానికి 45 స్లాట్లు, జూలై 7వ తేదీ మంగళవారం ఆర్థో విభాగానికి 45 మరియు కంటిచూపు విభాగానికి 23 స్లాట్లు కేటాయించారు. జూలై 8వ తేదీ బుధవారం ఆర్థో విభాగానికి 45 స్లాట్లు, జూలై 9వ తేదీ గురువారం జనరల్ వైకల్యాల విభాగానికి 20 స్లాట్లు సిద్ధం చేశారు. చివరిగా జూలై 17వ తేదీ శుక్రవారం మానసిక వైకల్యాల విభాగానికి 21 స్లాట్లు, జూలై 18వ తేదీ శనివారం అదే విభాగానికి 20 స్లాట్లతో ఈ శిబిరాలు ముగుస్తాయి. పైన పేర్కొన్న తేదీల్లో సదరం శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు తమ వెంట సంబంధిత మెడికల్ డాక్యుమెంట్లు, అవసరమైన ఎక్స్-రే నివేదికలు, ఖణ×ణ అప్లికేషన్ ఫారమ్, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో మరియు ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. అర్హులైన వారందరూ నిర్దేశిత తేదీల్లో ఉదయం 09:00 గంటలకల్లా ఆసుపత్రిలోని సదరం శిబిరానికి చేరుకుని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూపర్ ఇంటెండెంట్ స్పష్టం చేశారు

## మ్యాపింగ్ కాని ఓటర్లు కొత్త ఓటర్లను నమోదు చేపించాలి

**– సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



కరీంనగర్ టౌన్. జూన్ 25 (ప్రజాజ్యోతి) నగరంలోని 47 వ డివిజన్ లో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పర్యవేక్షించారు. అసలైన ఓటరు ఏ ఒక్కరికి అన్యాయం జరుగవద్దని మ్యాపింగ్ కాని ఓటర్ల నమోదుతో పాటు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ బిఎల్ఏ లు దగ్గరుండి చూసుకోవాలని మ్యాపింగ్ అయిన వారి ఎన్యుమరేషన్ పత్రాలు దగ్గరుండి నింపించి బి ఎల్ వో ద్వారా అప్ లోడ్ చేపించాలి ఎన్యుమరేషన్ ఫామ్ నింపించి ఇవ్వకపోతే డ్రాఫ్ట్ లిస్ట్ లో ఓటు నమోదు కాదు అందుకని తప్పకుండా ప్రతి ఎన్యూమరేషన్ ఫామ్ తప్పకుండా నింపించి ఇవ్వాలని బి ఎల్ ఏ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్,బిఎల్ వో సునీత,బిఎల్ వో సూపర్ వైజర్ జమున,శ్రీనివాస్ గౌడ్,కేశవ రెడ్డి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి మండలంలో ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రారంభం



**చొప్పదండి ,జూన్ 25 (ప్రజా జ్యోతి):** సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని చొప్పదండి మండలంలో గురువారం ప్రారంభించారు. ఈ ప్రక్రియలో భాగంగా మండలం లోని అన్ని పోలింగ్ బూత్ల పరిధిలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్వోలు) ఇంటింటి సర్వేకు వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తున్నారు. బూత్ లేవల్ అధికారులు ప్రతి ఇంటికి మూడు సార్లు వెళ్లి వివరాలు నమోదుకు సహాయం చేసి,పూర్తిచేసిన ఫారాలను సేకరిస్తారని, ఓటర్లు ఎమ్యూమరేషన్ పత్రాలను ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించేందుకు అవకాశం కల్పించిందని తహశీల్దారు పి.నవీన్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహసిల్దార్ కొలిమికుంట గ్రామాన్ని సందర్శించి బిఎల్ఓ లకు తగిన సూచనలు చేశారు.

## ఉపసర్పంచులు చలో హైదరాబాద్ ధర్నా.....



**ఎల్లారెడ్డిపేట జూన్ 25 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం నుంచి మరియు వీర్నపల్లి మండలాల నుంచి వివిధ గ్రామాల ఉపసర్పంచ్లు తమ చెక్ పవర్ రద్దు చేసే ఆలోచనలు విరమింపచేర్చుకొని మాకు గౌరవ వేతనం ఇవ్వాలని చలో ఉపసర్పంచ్ హైదరాబాద్ కు తరలి వెళ్ళినారు .ఎల్లారెడ్డిపేట ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మందాటి రాము యాదవ్ మండలం ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి ,బాల్రెడ్డి తదితరులు వెళ్లారు.

## ఇల్లంతకుంట మండలంలో ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రారంభం



ఇల్లంతకుంట ,జూన్ 25 (ప్రజా జ్యోతి): సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఇల్లంతకుంట మండలంలో గురువారం ప్రారంభించారు. ఈ ప్రక్రియలో భాగంగా మండలం లోని అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు) ఇంటింటి సర్వేకు వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తున్నారు. బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికి మూడు సార్లు వెళ్లి వివరాలు నమోదుకు సహాయం చేసి,పూర్తిచేసిన ఫారాలను సేకరిస్తారని, ఓటర్లు ఎమ్యూమరేషన్ పత్రాలను ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించేందుకు అవకాశం కల్పించిందని తహశీల్దారు సురేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహసిల్దార్ అనంతరం గ్రామాన్ని సందర్శించి బిఎల్ఓ లకు తగిన సూచనలు చేశారు.

## మీ ఓటు మీ భవిష్యత్తు ఓటరు జాబితా సవరణకు గ్రామస్తులకు పిలుపు,

**– మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి.**



కొనరావుపేట, జూన్.25(ప్రజాజ్యోతి)భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి, పిలుపునిచ్చారు. కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో ఈరోజు నుండి ఓటర్ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి ఓటరు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలని లేకపోతే వెంటనే బిఎల్ఓ ల వద్ద లేదా తహసిల్దార్ కు తెలుపాలని సూచించారు. ఓటర్లకు ఏదైనా సమస్య ఉన్నట్లయితే కాంగ్రెస్ పార్టీ నాయకులను సంప్రదించినట్లయితే వారు సహకరిస్తారని తెలిపారు. ఇందులో ఉపసర్పంచ్ వాసం పెళ్లి శ్రీనివాస్, నాయకులు జిన్నా రాజయ్యా,బాలు, ఉన్నారు.

### "ఆచార్య రత్న" పురస్కార గ్రహీత శర్మ కు ఆత్మీయ సత్కారం



కరీంనగర్ టౌన్ జూన్ 25( ప్రజాజ్యోతి ) విద్యా వేత్త, ఆచార్య రత్న పురస్కార గ్రహీత శ్రీ చైతన్య పీజీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ నాగిళ్ల సదాశివ శర్మ ను అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఇటీవల నెల్లూరు లో అఖిల భారత జాతీయ బ్రాహ్మణ ఐక్య వేదిక ప్రతినిధులు నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార ంగాని కిశర్మ చేసిన విశేష సేవలను కొనియాడారు. అనంతరం వారు శర్మ కు పులుగుచ్చాన్ని అందించి శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం. దత్తాత్రేయ శర్మ, కే. వి. ఎన్. ఆచార్య, సుబ్రహ్మణ్య శర్మ, శ్రీకాంత్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గుండేటి రాముపై ఏసీబీ కేసు నమోదు

**– రూ.87.44 లక్షల విలువైన ఆస్తులు గుర్తించిన ఏసీబీ**



కరీంనగర్ క్రైం, జూన్25, ప్రజాజ్యోతి: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గుండేటి రాము (42)పై ఆదాయాని కి మించిన ఆస్తుల కేసు నమోదు చేసినట్లు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం వెల్లడించారు. ప్రస్తుతం కరీంనగర్ అర్బన్‌లో విధులు నిర్వహిస్తున్న రాము గతంలో వేములవాడలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, ఎస్‌హెచ్‌ఓగా పనిచేశారు. ఏసీబీ అధికారులు తెలి పిన వివరాల ప్రకారం, తన సర్వీసు కాలంలో చట్టవిరుద్ధమైన, అనుమానాస్పద మార్గాల ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు వచ్చిన సమాచారం ఆధారంగా గుండేటి రాముపై కేసు నమోదు చేశారు. ఈ మేరకు మార్చి 17, 2026న క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా జగిత్యాల జిల్లా భవానీనగర్‌లోని ఆయన అద్దె నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో రూ. 20.67 లక్షల నగదు, ఎస్‌బీఐ ఖాతాలో రూ. 29.88 లక్షల బ్యాంకు నిల్వలు, ఆయన తండ్రి యూబీఐ ఖాతాలో రూ. 16.77 లక్షల నిల్వలు, రూ. 11.97 లక్షల విలువైన ఇతర వస్తువులు గుర్తించారు. అలాగే కరీంనగర్ పట్టణంలో రూ. 6.05 లక్షల విలువైన ఖాళీ స్థలం, సిరిసిల్లలో రూ. 2.18 లక్షల విలువైన వాణిజ్య భూమిని గుర్తించారు. మొత్తం మీద రూ. 87.44 లక్షల విలువైన చరాచర ఆస్తులను ఏసీబీ అధికారులు వెలికితీశారు. అయితే ఈ ఆస్తుల ప్రస్తుత మార్కెట్ విలువ పత్రాలలో చూపిన విలువ కంటే చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. సోదాల్లో నిందిత అధికారి తన అధికారాన్ని దుర్వినియోగం చేసి ఈ ఆస్తులను కూడబెట్టినట్లు ప్రాథమికంగా వెల్లడైందని ఏసీబీ తెలిపింది. ప్రస్తుతం సోదాలు కొనసాగుతుండగా, కేసుపై మరింత లోతుగా దర్యాప్తు జరుగుతోందని వెల్లడించి ంది. ఇదిలా ఉండగా, ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేసినట్లయితే ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు.

# 11వ డివిజన్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం

**– ప్రక్రియను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్, కార్పొరేటర్**



కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 25( ప్రజాజ్యోతి ) 11వ డివిజన్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, స్థానిక కార్పొరేటర్ ఆకుల నర్మద ప్రారంభించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికి తిరుగుతూ ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయగా, ఆ ప్రక్రియను ఆకుల నరసన్న, ఆకుల నర్మద పరిశీలించారు. ఓటర్ల వివరాల సేకరణ, నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆకుల నరసన్న మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఒక్క అర్హ ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా బీఎల్ఓలతో కలిసి డివిజన్‌లో ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్, బీఎల్ఓ అధికారులు లత, మంజుల, విజయ, శోభ, బీఎల్ఏలు శేఖర్, రమేష్ పాల్గొన్నారు.

## భూమి రిజిస్ట్రేషన్ ఆపాలంటూ...

### –తహాశీల్దార్ కార్యాలయంలో మహిళ అత్మహత్య యత్నం



హుజూరాబాద్, జూన్ 25 (ప్రజా జ్యోతి) : భూమి రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని హుజూరాబాద్ తహాశీల్దార్ కార్యాలయంలో మహిళ క్రిమిసంహారక మందు సేవించి అత్మహత్య పాల్పడిన ఘటన గురువారం కలకలం రేపింది. వివరాల్లోకి వెల్లితే... మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన దుకిరే అంబాజీకి తండ్రి వారసత్వం నుంచి వచ్చిన 1.28 ఎకరాల వ్యవసాయ కలదు. అంబాజీకి తల్లి దండ్రులు మృతి చెందడం, వివాహం జరుగకపోవడంతో ఒంటరిగా జీవిస్తున్నాడు. అయితే గత కొంతకాలంగా అంబాజీ బాగోగులు చిన్న నాన్నల కుమారులైన రాజ్ కమల్, బాపురావులు చూసుకుంటున్నారు. ఈ క్రమంలో అంబాజీకి చెందిన భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నందుకు తన సోదరులైన రాజ్ కమల్, బాబురావులు ప్రయత్నాలు చేస్తున్నారు. గత ఆరు నెలల క్రితం రాజ్ కమల్ అనే వ్యక్తి తన పేరుపై భూమిని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. బాపురావు అభ్యతంరం తెలిపడంతో రిజిస్ట్రేషన్ నిలిపివేశారు. ఇటీవల భాపురావు తనపైరుపై అంబాజీ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రాజ్ కమల్ కుటుంబ సభ్యులు తహాశీల్దార్ కార్యాలయంలోకి వచ్చారు. రాజ్ కమల్ తల్లి పద్మ మాకు రిజిస్ట్రేషన్ చేయకుండా బాపురావుకు ఎలా చేస్తారని తహాశీల్దార్ నరేందర్ తో వాగ్వాదానికి దిగింది. ఈ క్రమంలోనే తమ వెంట తెచ్చుకున్న క్రిమిసంహారక మందు సేవించి అత్మహత్య యత్నానికి పాల్పడింది. గమనించిన తహాశీల్దార్ సిబ్బంది హుటాహుటిన 108 వాహనం ద్వారా హుజూరాబాద్ ఏరియా అసుపత్రికి తరలించారు. ఈ విషయంపై తహాశీల్దార్ నరేందరన్ ను వివరణ కోరగా అంబాజీకి చెందిన భూమిని ఎవరికి రిజిస్ట్రేషన్ చేయడం లేదని తెలిపారు.

# నగరపాలక సంస్థలో ప్రారంభమైన ఓటర్ సమగ్రసవరణ ప్రక్రియ

**– ఇంటింటిని సందర్శించిన భూత్ లెవల్ అధికారులు.**
**– ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి. కమీషనర్ ప్రఫుల్ దేశాయ్.**



**కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 25(ప్రజాజ్యోతి ):-** ఓటర్ జాబితాను పక్కాగా రూపొందించడంలో ప్రభుత్వం " సర్ " ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ నేపథ్యంలో కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా గురువారం నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో అర్బన్, రూరల్, కొత్తపల్లి ఎమ్మార్వోలు, రెవెన్యూ అధికారులు సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలో ప్రారంభమైన "సర్" ప్రక్రియ, బూత్ లెవల్ అధికారులు చేపట్టాల్సిన ఇంటింటి సర్వే, ఓటర్ సమగ్ర సవరణ ప్రక్రియలో చేపట్టాల్సిన నియమ నిబంధనలు,తదితర కీలక అంశాల పై ఎమ్మార్వో అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఓటర్ సవరణ ప్రక్రియ, దరఖాస్తు ఫాంల పంపిణీ తదితర విషయాల పై పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం బి ఎల్ ఓ అధికారులకు ఓటర్ సవరణ కిట్లు, పంపిణీ చేశారు. అంతే కాకుండా నగరంలో పలు ప్రాంతాలను సందర్శించి ఓటర్ సమగ్ర సవరణ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి పరిశీలించారు. ఎమ్మార్వో అధికారులతో పాటు బిఎల్ఓ సూపర్ వైజర్లకు కీలక సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎలాంటి తప్పులు దొర్లకుండా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఓటర్ సమగ్ర సవరణ ఫాంల పంపిణీ, ఇంటింటి సర్వే సమర్థవంతంగా జరగాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.... ప్రభుత్వం చేపట్టిన ఓటర్ సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. బూత్ లెవల్ అధికారులు (బి.ఎల్.ఓలు) ప్రతి ఇంటిని సందర్శించి ఇంటికి రెండు చొప్పున ఓటర్ సవరణ దరఖాస్తు ఫాంలను అందజేయాలని సూచించారు. దరఖాస్తు ఫాంల పంపిణీ అనంతరం వివరాల నమోదుకు సంబంధించి బూత్ లెవల్ అధికారులు వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి రోజు భూత్ లెవల్ లో ఎన్ని దరఖాస్తు ఫాంలు పంపిణీ చేస్తున్నారో వాటి వివరాలను ఎక్సెల్ షీట్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అర్హులైన వారందరిని ఓటర్లుగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగర పరిధిలో ఎవరూ ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. డబుల్ ఓటర్స్, డూప్లికేట్ ఓటర్లు, మరణించిన ఓటర్ల గుర్తించి.. తొలగించాలని అన్నారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు హక్కు ఉండటం, అలాగే మరణించిన వ్యక్తి ఓటర్ జాబితా లో ఉండటం అన్న విషయాల పై ప్రత్యేక దృష్టి పెట్టి పర్యవేక్షణ చేయాలన్నారు. అలాంటి ఓట్లను నిబంధనల ప్రకారం తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చేలా చూసుకోవాలని, చిరునామాల మార్పులను క్షుణ్ణంగా పరిశీలించి సవరించాలని సూచించారు. యువ ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి పెట్టి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీ యువకుడిని ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు. ఓటర్ సమగ్ర సవరణ ప్రక్రియ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. బిఎల్ఓ లకు అవసరమైన ఫారాలతో పాటు 17 వస్తువులతో కూడిన కిట్లను అందజేశామన్నారు. వారు ఇంటి సందర్శనలో ప్రతి ఓటర్ కు రెండు ఫారాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. నగర వ్యాప్తంగా 1200 నుండి 1500 ఓటర్లకు ఒక బూత్ లెవల్ అధికారులను నియమించి ఓటర్ సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి ఓటర్ సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రత్యేక జాగ్రత్త చర్యలు చేపట్టి పక్కా ఓటర్ జాబితాను రూపొందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల జూన్ 25 నుండి జులై 24 వరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ, జూలై 24 ముసాయిదా ఓటర్ల జాబితా, జూలై 31 న అభ్యంతరాల స్వీకరణ, జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల పరిష్కారం, జూలై 31- సెప్టెంబర్ 28 ఓటర్ తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఓటర్ సవరణ ( సర్) ప్రక్రియకు నగర ప్రజలు సహకరించాలని కోరారు. ఈ

## వేములవాడ మాజీ ఎస్ హెచ్ఓ ఇంట్లో ఏసీబీ సోదాలు: రూ. 87.44 లక్షల అక్రమాస్తులు లభ్యం

**–అధికార దుర్వినియోగంతో ఆస్తుల కూడిక:**
**కరీంనగర్ అర్బన్ ఎక్సైజ్ సీఐ ఇల్లే లక్ష్యంగా తనిఖీలు**
**భారీగా నగదు, ప్లాట్లు గుర్తించిన ఏసీబీ అధికారులు**

**వేములవాడ,జూన్,25:ప్రజాజ్యోతి.** కరీంనగర్ అర్బన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గుండెటి రాము (42) పై ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల కింద అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు కేసు నమోదు చేశారు. గతంలో వేములవాడ ఎక్సైజ్ స్టేషన్ ఎస్ హెచ్ఓగా విధులు నిర్వహించిన ఆయన, తన సర్వీస్ కాలంలో అధికార దుర్వినియోగానికి పాల్పడి అక్రమ మార్గాల్లో పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెట్టారనే నమ్మదగిన సమాచారంతో ఈ నెల 24న ఏసీబీ అధికారులు ఈ కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఏడాది మార్చి 17న నమోదైన క్రిమినల్ దుష్ప్రవర్తన కేసు (సీఆర్ . నంబర్. 05/ఆర్ ఆర్ సి ఓ – ఏ సి బి – కె ఎన్ ఆ ర్ /2026) ఆధారంగా జగిత్యాలలోని భవానీ నగర్ లో ఉన్న ఆయన అద్దె ఇంట్లో (ఇంటి నంబర్: 4-2/7/9) అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిందితుడి ఎస్‌బీఐ ఖాతాలో రూ. 29,88,317/- నగదు, ఆయన తండ్రి యూబీఐ ఖాతాలో రూ. 16,77,978/- బ్యాంక్ నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. వీటితో పాటు ఇంట్లో రూ. 20,67,850/- చేతి నగదు, రూ. 11,97,000/- విలువైన ఇతర సామాగ్రి లభించాయి. అలాగే కరీంనగర్ పట్టణంలో రూ. 6,05,000/- విలువైన ఒక ఓపెన్ ప్లాట్, సిరిసిల్లలో రూ. 2,18,484/- విలువైన కమర్షియల్ ల్యాండ్‌కు సంబంధించిన పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దస్తావేజుల ప్రకారం వీటి మొత్తం విలువ రూ. 87,44,629/- గా తేలినప్పటికీ, బహిరంగ మార్కెట్లో వీటి విలువ చాలా రెట్లు ఎక్కువగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కేసులో మరిన్ని సోదాలు, లోతైన దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు లేదా వాట్సాప్ (9440446106) ద్వారా సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచబడతాయని అధికారులు స్పష్టం చేశారు.



# సీసీ రోడ్డు పనిని ప్రారంభం.

**మాజీ. ఎంపీపీ. మాజీ జెడ్పిటీసి.**



**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 25 (ప్రజా జ్యోతి)** కాలువ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టే సిసి రోడ్డు పనిని సర్పంచ్ బంగారు రమేష్. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. మాజీ జెడ్పిటిసి లంక సదయ్యలు .గురువారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ మాజీ ఎంపీటీసీ పొట్యాల మొండయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మునీర్ వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ సబ్బని రాజమల్లు. అవినాష్. డైరెక్టర్ ఎనగంటి రవి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే ఆసుపత్రులపై చర్యలు: అదనపు కలెక్టర్ రాజా గౌడ్



**జగిత్యాల టౌన్, జూన్ 25 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ అధ్యక్షతన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రులలో కేవలం రిజిస్ట్రేషన్ చేసుకున్న అర్హులైన వైద్యులు, సిబ్బంది మాత్రమే చికిత్స అందించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వైద్యులు లేదా సిబ్బంది మారితే ఆ వివరాలను వెంటనే వైద్య ఆరోగ్యశాఖకు తెలపాలని స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. సుజాత మాట్లాడుతూ, ఆసుపత్రులు చట్టానికి లోబడి పనిచేయాలని, ప్రజలను భ్రమలకు గురిచేసే తప్పుడు ప్రకటనలు చేయడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పోలీస్ ఎస్సై ఎస్. శ్రీకాంత్, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ జి. హేమంత్, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ఎం. జయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## తాటిపల్లిలో ముమ్మరంగా ఎన్యూమరేషన్ ప్రక్రియ

**జగిత్యాలరూరల్, జూన్ 25 (ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో ఎస్ఐఆర్ (ూ×=) ఎన్యూమరేషన్ ప్రక్రియను అధికారులు పారదర్శకంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి, ఓటు హక్కు కలిగిన వారందరికీ ఎన్యూమరేషన్ ఫారాలను అందజేశారు. ఓటర్ల జాబితా పకడ్బందీగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈ కార్యక్రమంలో తాటిపల్లి సర్పంచ్ బోలిశెట్టి గంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వంశీ వర్ధన్ పాల్గొని పర్యవేక్షించారు. అలాగే, బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీూ) పద్మ, భాగ్య, కారోబార్ కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఎన్యూమరేషన్ ఫారాలను పొందిన ప్రతి ఒక్కరూ వివరాలను సరిచూసుకోవాలని, ఏవైనా సందేహాలుంటే తమను సంప్రదించాలని గ్రామస్తులకు సూచించారు.

# బాలికల కలల పల్లెలో... కలెక్టర్ సార్ పాఠాలు!



మేడిపల్లి జూన్ 25 ప్రజా జ్యోతి ఆకాశం మబ్బు పట్టి ఉంది. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఎప్పటిలాగే విద్యార్థుల సందడితో కిలకిలలాడుతోంది. అప్పుడే సమయం మధ్యాహ్నం కావస్తోంది. హఠాత్తుగా స్కూల్ గేట్ లోపలికి ఒక తెల్లటి కారు వచ్చి ఆగింది. అందులోంచి దిగింది మరెవరో కాదు... స్వయంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఐఏఎస్! ముందస్తు సమాచారం లేని ఆ ఆకస్మిక పర్యటనతో పాఠశాల సిబ్బంది ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. కలెక్టర్ నేరుగా తరగతి గదుల్లోకి అడుగుపెట్టారు. అధికారిక దర్పం పక్కన పెట్టి, విద్యార్థుల మధ్యకు వెళ్లి కూర్చున్నారు. ఒక స్నేహపూర్వక చిరునవ్వుతో పిల్లలతో మమేకమయ్యారు. అంతటితో ఆగక, ఆయనే స్వయంగా చాక్ పీస్ పట్టి బ్లాక్ బోర్డుపై పాఠాలు బోధించడం ప్రారంభించారు. ఒక పెద్దన్నలా మారి పిల్లల అభ్యాస స్థాయిని పరీక్షించారు. కలెక్టర్ సార్ అడిగిన ప్రశ్నలకు పిల్లలు అంతే ఉత్సాహంగా సమాధానాలు ఇస్తుంటే, ఆయన ముఖంలో విద్యా ప్రమాణాల పట్ల సంతృప్తి కనిపించింది. పాఠాలు ముగిశాక, మధ్యాహ్న భోజన సమయమైంది. కిచెన్ వైపు వెళ్లిన కలెక్టర్... ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని విద్యార్థులను ఆరా తీశారు. భోజన నాణ్యతను కేవలం కంటితో చూసి సరిపెట్టుకోలేదు. విద్యార్థులతో కలిసి కింద సహబంతి భోజనానికి కూర్చున్నారు. వారితో కలిసి తింటూ, వంటల రుచిని, నాణ్యతను స్వయంగా పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం, కిచెన్ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు గట్టిగా సూచించారు. సరిగ్గా అదే సమయంలో, పాఠశాల ప్రిన్సిపాల్ ఒక ముఖ్యమైన సమస్యను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. "సార్, ఇక్కడ విద్యార్థినుల సంఖ్య పెరుగుతోంది. వారికి అదనపు డార్మెటరీ (వసతి గది) అవసరం చాలా ఉంది" అని విన్నవించారు. సమస్య తీవ్రతను తక్షణమే అర్థం చేసుకున్న కలెక్టర్, ఏమాత్రం ఆలస్యం చేయకుండా... "వెంటనే డార్మెటరీ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయండి" అంటూ అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. ఆ మాటకు విద్యార్థినుల కళ్లలో ఆనందం మెరిసింది. సమస్యలను తెలుసుకోవడమే కాదు, వాటికి అక్కడికక్కడే పరిష్కారం చూపిన కలెక్టర్ చొరవకు అందరూ అభినందనలు తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్‌కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, తహసీల్దార్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టర్ రాక ఆ పాఠశాల పిల్లల్లో కొత్త నమ్మకాన్ని, చదువుపై మరింత ఉత్సాహాన్ని నింపింది.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'అన్న-అక్క' డిజిటల్ మెంటర్‌షిప్ ప్రారంభం

- ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. చంద్రయ్య
- 59 ప్రభుత్వ పాఠశాలలకు 202 మంది విద్యార్థినుల కేటాయింపు
- సాంకేతిక సహకారం అందిస్తున్న పై జామ్ ఫౌండేషన్'

**జగిత్యాల టౌన్, జూన్ 25 (ప్రజా జ్యోతి):** స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ విద్యను పెంపొందించే లక్ష్యంతో "ఏఐ అండ్ డిజిటల్ లెర్నింగ్ 'అన్న-అక్క' మెంటర్‌షిప్ ప్రోగ్రామ్" రిజిస్ట్రేషన్, శిక్షణా ప్రక్రియను కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. చంద్రయ్య గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థినులు డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. 'పై జామ్ ఫౌండేషన్' సాంకేతిక సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు కోడింగ్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కళాశాల నోడల్ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ ఎన్. వాసవి, కె. రామచంద్రం, ఎస్. మల్లికార్జున్ లు విద్యార్థినులకు ఈ శిక్షణ అందిస్తున్నారని పేర్కొన్నారు.

**పాఠశాల విద్యార్థులకు ఏఐ నైపుణ్యాలు:**

కళాశాలలో శిక్షణ పొందుతున్న 202 మంది డిగ్రీ విద్యార్థినులను జగిత్యాల పరిసర ప్రాంతాల్లోని 59 ప్రభుత్వ పాఠశాలలకు మెంటర్లుగా



కేటాయించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ మెంటర్లు తాము నేర్చుకున్న డిజిటల్ నైపుణ్యాలను ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు ఉచితంగా నేర్పిస్తారన్నారు. తద్వారా పాఠశాల స్థాయిలోనే పిల్లలకు అధునాతన ఏఐ సాంకేతికతపై అవగాహన వస్తుందని చెప్పారు.

**డిగ్రీ విద్యార్థినులకు క్రెడిట్లు.. నాయకత్వ లక్షణాలు:**

ఈ మెంటర్‌షిప్ ప్రక్రియలో పాల్గొనే డిగ్రీ విద్యార్థినులకు వారి కోర్సులో భాగంగా 2 అకడమిక్ క్రెడిట్లు లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు. చిన్న పిల్లలకు బోధించడం ద్వారా విద్యార్థినులలో అద్భుతమైన బోధనా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది శ్రీలత, డి. సుజాత, నీరజ, ఎస్. సత్యం, తిరుపతి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# పురాతన ఎమ్మార్వో కార్యాలయ కూల్చివేతపై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం.. ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్.



**జగిత్యాల, జూన్ 25, ప్రజాజ్యోతి.** జగిత్యాల పట్టణ కేంద్రంలో ఉన్న పురాతన ఎమ్మార్వో కార్యాలయ భవనాన్ని అధికారులు కూల్చివేయడంపై ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులే ఇటువంటి చర్యలకు పాల్పడటం బాధాకరమని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం కూల్చివేసిన స్థలాన్ని సందర్శించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం మాదిగ మాట్లాడుతూ, చారిత్రక ప్రాధాన్యం ఉన్న కట్టడాలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. అలాంటి పురాతన నిర్మాణాలను కనుమరుగుచేయడం ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు. ఈ భవనాన్ని పరిరక్షించాలని స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు ఇచ్చినట్లు తెలిసినా, అధికారులు కూల్చివేయడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఎమ్మెల్యే దరఖాస్తుకు విలువ లేకపోయిందా? లేక ఆయనకు తెలియకుండానే ఈ చర్యలు జరిగాయా? అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని తెలిపారు. కూల్చివేసిన స్థలాన్ని ప్రైవేట్ సంస్థలకు లేదా వాణిజ్య అవసరాలకు కేటాయించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. జిల్లాలోని ఇతర పురాతన కట్టడాల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. జగిత్యాల ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు స్పష్టత ఇవ్వాలని, ప్రభుత్వ ఆస్తులను రక్షించే చర్యలు చేపట్టాలని కోరారు. లేదంటే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రజలను ఏకం చేసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ, జిల్లా కార్యదర్శి సంగెపు మత్తు మాదిగ, జిల్లా సంయుక్త కార్యదర్శి బదనపల్లి సురేష్ మాదిగ, జగిత్యాల నియోజకవర్గ కో-కన్వీనర్ కొడెటి సునీల్ మాదిగ, నరేష్ మాదిగ, మల్లేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు సవరణ సర్వే ప్రారంభం

**కొడిమ్యాల, జూన్ 25.(ప్రజాజ్యోతి):** సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమాన్ని కొడిమ్యాల మండలంలో గురువారం ప్రారంభించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలు) అవసరమైన షెడ్యూళ్లు, దరఖాస్తు ఫారాలు, ఇతర ఎన్నికల సామగ్రిని తహసీల్దార్ డి. నరేష్ పంపిణీ చేశారు. అనంతరం బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటికీ వెళ్లి షెడ్యూళ్ల పంపిణీతో పాటు ఓటర్ల వివరాల సేకరణ చేపట్టారు. పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి కార్యక్రమ అమలును ఆయన పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ప్రతి అర్హుడైన ఓటరును గుర్తించి వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు బీఎల్ఓలకు పూర్తి సహకారం అందించి అవసరమైన పత్రాలను సమర్పించడం ద్వారా తమ ఓటరు నమోదును ధృవీకరించుకోవాలని తహసీల్దార్ కోరారు. ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్ణీత గడువులో



పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.